www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 24 డిసెంబర్ 2023

5

వైఎస్ఆర్

కూలీ బిడ్డ.. ఎస్ఐగా ఎంపిక

- రాయలసీమ జోన్ పరిధిలో 4వ ర్యాంకు

ప్రజాశక్తి-చెన్నూరు

రోజూ వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి తమ బిడ్డను కష్టపడి చదివించారు తల్లిదండ్రులు. వారి కష్టాన్ని గుర్తించిన కుమారుడు ఎస్ఐ ఎంపికల్లో తన సత్తా చాటారు. మండల కేంద్రంలో భవానినగర్‌కు చెందిన అరవ సిద్ధారెడ్డి 2023 బ్యాచ్‌లో ఎస్ఐగా ఎంపికయ్యారు. ఎంపిక పరీక్షల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. రాయలసీమ జోన్ పరిధిలో 40వ ర్యాంకు సాధించారు. సిద్ధారెడ్డి పదో తరగతి వరకు చెన్నూరు ఆర్ఆర్ పాఠశాలలో చదివారు. ఇంటర్, డిగ్రీ బిఎస్‌సి కడపలో చదివాడు. ఎస్ఐ పోస్టు దక్కించుకోవాలనే లక్ష్యంతో కడప వెంకటసాయి కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. ఆయన తండ్రి సుబ్బరాయుడు కొనేళ్ల కిందట అనారోగ్య కారాణాల వల్ల మృతిచెందారు. తన అక్కలు, బంధువులో ప్రోత్సాహంతో ఎస్ఐగా ఉద్యోగం సాధించానని చెప్పారు.

సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల రిలే దీక్షలు

- 12 అంకెతో విన్నూతంగా నిరసన
- వైఎస్ఆర్ విగ్రహానికి వినతి

వేంపల్లె : జీతాల పెంపుదల కోసం అంగన్వాడీ మహిళాలు 12 రోజులుగా సమ్మె నిర్వహించారు. కంటి తుడుపు జీవోలు జారీ చేయడంతో కడుపు నిండదని అంగన్వాడీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. శనివారం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని 12వ అంకె ఆకారంలో మహిళాలు కూర్చొని విన్నూతంగా నిరసన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సంఘాల నాయకులైన లలితా, సరస్వతి, శైలజాలు మాట్లాడుతూ అంగన్వాడీలకు నెలకు రూ. 26 వేలు జీతాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనియన్లను పిలిపించి సమస్యలపై చర్చించి అంగన్వాడీలకు న్యాయం చేయాలని కోరారు. పాదయాత్రలో సమయంలో సిఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మహిళాలను రోడ్డుకు ఈడ్చడం మంచిది కాదని వాపోయారు. **పులివెందుల టౌన్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం పులివెందుల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వంటావార్పు చేస్తూ అంగన్వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **కడప అర్బన్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు కోసం ఏపీ అంగన్వాడి వర్కర్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. సిఎం జిల్లా పర్యటన సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రకటన చేస్తారేమో అన్న ఆశతో కార్యకర్తలు, ఆయాలు ఎదురు చూశారు. వీరికి నిరాశ మిగిలింది. కార్యక్రమంలో యూనియన్ కడప ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి అంజనీ దేవి పాల్గొన్నారు. **చాపాడు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఒగన్వాడీ కార్యకర్తలు శనివారం తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని 12వ రోజు రిలే

చాపాడులో దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు

నిరాహారదీక్షలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల నాయకురాలు సుజాత మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొ స్తున్నామని ఎన్నికలకు ముందు సీఎం జగన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం నిరంకుశత్వంగా అంగన్వాడీ కేంద్రాలను బలవంతంగా తెరిచే ప్రయత్నం చేస్తుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పల్లవోలు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్‌లు మెగిళి రామాంజనేయులు, రామ్మోహన్ భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రాధా, మహాలక్ష్మి, వరలక్ష్మి, సరస్వతి, ఆదిలక్ష్మి , ఝాన్సీ, అంజనమ్మ పాల్గొన్నారు. **దువ్వూరు :** మండల కేంద్రమైన స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తల సమ్మె 12వ రోజుకు చేరింది. శనివారం వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని చేపట్టారు. **కొండాపురం :** మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా తెలుగు దేశం పార్టీ నాయకులు.చామల శ్రీనివాసులురెడ్డి, చామల బాబురెడ్డి, చామల విష్ణువర్షన్ రెడ్డి, వెంకట రమణ మద్దతు తెలిపారు. అంగన్వాడీ న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

కడపలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

బద్వేల్‌లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

కడపకు కొత్తరూపు!

ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

వైద్యులతో సెల్ఫీ దిగుతున్న సిఎం జగన్

- బద్వేల్‌లో రూ.1,000 కోట్లతో సెంచురీ పరిశ్రమ
- సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్‌కేర్, సైక్రియాటిక్ ఆస్పత్రుల ప్రారంభోత్సవాలు
- బద్వేల్, కడప ప్రాంతాల పర్యటనలో సిఎం జగన్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/బద్వేలు/కడప అర్బన్/కడప

కడపలో ఆహ్లాదకరమైన రాజీవ్‌పార్క్ మొదలుకుని కీలక సర్కిళ్ల ఆధునీకరణ, సూప ర్‌స్పెషాలిటీ ఆస్పత్రి, బద్వేల్‌లో సెంచురీ ఏర్పాటు పనులతో కడప నగరానికి కొత్తరూపు తీసుకొ చ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన కడప, బద్వేల్ పట్టణాల్లోని పలు అభివృద్ధి పనుల ప్రారం భోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చామన్నారు. కడప నగరంలో రూ.56 కోట్లతో అంబే ద్కర్ సర్కిల్, రూ.1.50 కోట్ల కుడా నిధుల సహా యంతో కోటిరెడ్డి సర్కిళ్లను ఆధు నీకరిం చామన్నారు. పచ్చదనంతో కూడిన రాజీవ్‌పార్క్, ఆరో గ్యానికి కొత్త హంగులు, అధునాతన వసతు లతో కూడిన మున్సిపల్ పార్కులు, రహదా రులు, పార్కింగ్ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, డివైడర్లు నగ రానికే తలమానికంగా ఉన్నాయన్నారు. కడప నగరాభివృద్ధిలో భాగంగా స్వచ్ఛతకు, పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కడప నగరా భివృద్ధికి అందజేసిన ప్రతిపాదనలన్నింటికీ ఆమోదం తెలిపి, పూర్తి చేసిన అభివృద్ధి పనుల్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి చేశారని, వీటిలో చాలా పనులు పురోగతిలో

కంటి ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకుంటున్న ముఖ్యమంత్రి

ఉన్నాయని తెలిపారు. నగరంలోని ప్రధా న రహదారుల విస్తరణ పనులు చేపట్టి, గతంలో ఏ ప్రభుత్వమూ చేయని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి వైజంక్షన్ వరకు రహదారిని పూర్తి చేయడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం లభించిందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి వైజంక్షన్ ద్వారా అప్సర సర్కిల్‌ను కలిపే ప్రధాన రహదారి విస్తరణలోని అడ్డంకులను అధిగమించి, వాహనాల రాకపోకలకు అనువుగా తీర్చిదిద్దిన కమిషనర్ కీలకపాత్ర పోషించారని ప్రశంసించారు. నగరంలోని మరో ప్రధాన కూడలి కోటిరెడ్డి సర్కిల్‌ను అధునాతన హం గులతో పునర్మిర్మాణం చేపట్టామన్నారు. సరికొత్త ఇంజినీరింగ్ డిజైన్‌తో వాటర్‌ఫౌంటెన్, పచ్చటి పూల మొక్కల మధ్య కోటిరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టి ంచడం నగరానికే వన్నె తీసుకొచ్చినట్ల యింద న్నారు. కడప నడిబొ డ్డున ఉన్న ఏడు రోడ్ల కూడలి అంత్యంత ప్రాధాన్యతను సంతరించు కుందని తెలిపారు. కార్యక్రమంలో అభివృద్ధి పనుల ప్రారంభో త్సవాల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలం సురేష్, ఉప ముఖ్య మంత్రి అంజాద్‌బాషా, ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి, బద్వేల్ ఎంఎల్‌ఏ డాక్టర్ సుధ, పి.రవీంద్రనాధరెడ్డి, ఎమ్మెల్సీ ఇ.రామ చంద్రారెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లి కార్జునరెడ్డి, కడా ఛైర్మన్ గురుమోహన్, ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజ యప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిం దరెడ్డి, సెంచురీ ఫ్లైవుడ్ ఛైర్మన్ సజ్జన్ బజ ంకా, మేనేజింగ్ డైరెక్టర్, సంజయ్ అగర్వాల్, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ కేశన్‌బజంకా, ప్రెసిడెంట్ హి మాంశ, వైస్ ప్రెసిడెంట్ తుషార్ పట్నాయక్, ఎగ్జి క్యూటివ్ అసిస్టెంట్ అంకిత్ బంటియా, కలెక్టర్ విజయకుమార్, జెసి గణేష్ కుమార్, ట్రైనీ కలెక్టర్ భరద్వాజ్, కమిషనర్ జి.ఎస్.ఎస్ ప్రవీణ్‌చంద్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఆర్డీఓ మధుసూదన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్ ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులతో సిఎం



ఆధునికీకరించిన కలెక్టరేట్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి

సిఎం రాక.. ఉద్యమ నాయకుల అరెస్టు

ఉద్యమకారులను అరెస్టు చేస్తున్న పోలీసులు

పోలీస్‌స్టేషన్ డివైఎఫ్ఐ నాయకులు ఓబులేసు, శివకుమార్‌కు నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్/కడప అర్బన్

ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఉద్యమ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ కట్టడి చేశారు. పలువురిని అరెస్టు చేశారు. మరి కొందరికి ముందస్తు నోటీసులు అందజేశారు. కడప నగరంలో మున్సిపల్ కార్మిక నాయకులను అరెస్టు చేసి నిర్బందించారు. అరెస్టయిన వారిలో సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు గోపి, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కడప నగర అధ్యక్షులు సుంకర రవి, విజయ్‌భాస్కర్, డివైఎఫ్ఐ నాయకులు ఓబులేసు, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, ఎఐటియుసి నాయకులు రామారావు, నరసింహులు ఉన్నారు. జమ్మలమడుగులో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివకుమార్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు అంగన్వాడీ, ఆశా, వర్కర్లు తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి స్పంది ంచకపోవడం దారుణం అన్నారు. హక్కులు అడుగుతారని, ప్రశ్నిస్తారని అభద్ర తా భావంతో నియంతలాగా ముందస్తు అరెస్టులు, నోటీసులు ఇవ్వడం ఘోరం అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలో వున్నామా లేకా రాచరిక వ్యవస్థలో వున్నామా అని ప్రశ్నించారు. ఇలా నియంత లాగా వ్యవహరించడంతో పక్క రాష్ట్రంలో ప్రజలు ముఖ్యమంత్రినే మార్చేశారు అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారిం చాలని ఇలాంటి నిర్బంధాలతో ఉద్యమాలను అనిచివేయాలని అనుకోవడం అవివేకం అన్నారు. **అఖిపక్ష నాయకుల అరెస్టు..** 'జగన్ గో బ్యాక్'అంటూ నినాదాలు చేస్తూ శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద నుంచి కోటిరెడ్డి సర్కిల్ వద్ద జగన్ పర్యటనను అడ్డుకునేందుకు ర్యాలీగా వెళ్తున్నఅఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి చింతకొమ్మదిన్నె పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో టిడిపి రాష్ట్ర నాయకులు బి. హరి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎస్.ఎ. సత్తార్, బి.ఎస్.పి గుర్రప్ప, సి ఆర్ వి ప్రసాద్ ఉన్నారు. కార్యక్రమంలో యం.వి సుబ్బారెడ్డి, బసిరున్నిసా, జి. వేణుగోపాల్, కె.సి. బాదుల్లా, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, కాంగ్రెస్ ఆసిఫ్ ఖాన్, దస్తగిరి, జి.వలరాజు, సావంత్ సుధాకర్, మునేయ్య, బ్రహ్మం, ఆర్. బాబు, శివ, తేజ, కొండయ్య, పక్కెరప్ప పాల్గొన్నారు.

కలసపాడులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కలసపాడు : మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను పాఠశాల కస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్‌రెడ్డి, చిత్తా ప్రభావతి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీస్తు జననంతో ప్రపంచం రెండు విధాలుగా తయారైందని, క్రీస్తుపూర్వం, క్రీస్తు శకం, అనే విధంగా మార్పు చెందిందని వారు తెలిపారు. అనంతరం క్రీస్తు పుట్టుక నాటికను చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శాంటా క్లాస్ వేషధారణలో విద్యార్థులు అలరించారు. **కడప :** నగరం ఐటిఐ సర్కిల్ వద్దనున్న వికాస్ హైస్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడు కలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరెస్పాండెంట్ వికాస్ హరికృష్ణ హెడ్మా స్టర్ హమీద్ , ఉపాధ్యాయులు మరియు శాంటా ప్లాజాతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండ్‌మాట్లాడుతూ ఏసుక్రీస్తు తన బోధ నలో మానవాళికి ప్రేమను పంచడం నేర్పించాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శాంటా క్లాస్ వేషధారణలో విద్యార్థులు పిల్లలందరికీ కూడా స్వీట్లు పెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పర్వీన్, ఏవో స్వర్ణలత, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రయివేట్ పాఠశాలల జెఎసి సమావేశం

కడప అర్బన్ : నగరంలోని రాయచోటి రోడ్డులో ఉన్న శుభం కన్వెన్షన్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ పాఠశాలల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్రస్థాయి ప్రయివేట్ పాఠశాల విద్యా సదస్సు ఈనెల 24 నిర్వహించనున్నట్లు ఎంపి ప్రయివేట్ పాఠశాలల జెఎసి చైర్మన్ లెక్కల జోగి రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ప్రయివేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చి ంచడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 500 పైగా పాఠశాల అధిపతులు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్‌జెడి వెంకటకృష్ణారెడ్డి, ఎస్ఎస్ఎ పిఒ అంబవరం ప్రభాకర్ రెడ్డి, అడ్వకేట్, ప్రయివేట్ విచ్చేస్తారని పేర్కొన్నారు.

సార్వత్రిక సమరానికి సన్నాహకాలు

ప్రజాశక్తి - కడప

పార్టీ కన్వీనర్లతో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు

సార్వత్రిక ఎన్నికలకు పార్టీ పరంగా తక్షణమే సన్నాహాలు ప్రార ంభించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గుండ్లకుంట శ్రీరాములు పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు, అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక ఎంతో సమయం లేదని మండలాల వారీగా పార్టీ శ్రేణులు ఇందుకు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. మండల కమిటీల ఏర్పాటు, ఎన్నికలకు ముందు కఠోర శ్రమ, అంకిత భావం, బూత్ నాయకులను జాగ్రత్తగా ఎంపిక చేయడం, ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు మొత్తంగా సన్నద్ధం కావడం వంటి అంశాలపై ప్రధానంగా సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు బండి జకరయ్య, నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ శర్మ, కాంగ్రెస్ పార్టీ ఎర్రగుంట్ల అధ్యక్షులు యేసయ్య, జమ్మలమడుగు మండల అధ్యక్షులు పుష్పరాజు, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షులు రాజేష్, పులివెందుల అధ్యక్షులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, రాజుపాలెం అధ్యక్షులు రషీద్ పాల్గొన్నారు. అనంతరం మాజీ ప్రధాని పి.వి నరసింహారావు 19వ.వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయండి

చెన్నూరు : ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి చీర్లసురేష్ యాదవ్ మార్కెట్‌యార్డు చైర్మన్ జి.ఎన్. భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శివాలయంలో 'ఆడదాం ఆంధ్ర' ఫ్రీ లాంచింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మంగా చేపడుతోందని తెలిపారు. సచివాల పరిధిలోని ఉత్సాహవంతులైన యువకుల తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఆటల పోటీల్లో పోటీలలో ఎక్కువ మంది పాల్గొనేలా ప్రభుత్వ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకొని కృషి చేయాలని తెలిపారు. మండలానికి ఎక్కువ పతకాలు వచ్చేలా చూడాలని కోరారు.

శిలాఫలకాలకే పరిమితమైన సిఎం : డివైఎఫ్ఐ

బద్వేలు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కడప జిల్లాలో శిలాఫలకాలు, పునాది రాళ్ల, రిబ్బన్ కటింగ్‌లకే పరిమితం కావడం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు జిల్లాలో ఉన్నటువంటి ప్రజా సంఘాల నాయకులకు, పార్టీ నాయకులకు పోలీసులు ద్వారా నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక బద్వేల్ పట్టణంలోని సుందరయ్య భవనంలో సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా పర్యటన కోసం మూడు రోజుల నుంచి కడప నగరంలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురై ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఎన్నోసార్లు జిల్లా పర్యటనకు వచ్చారని ఒక్కసారైనా కడప ఉక్కు గురించి ప్రస్తావించిన పాపాన పోలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కడప జిల్లాలో పరిశ్రమలు కోసం పునాదిరాళ్లు కాకుండా పనులు మొదలుపెట్టి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

అధికారుల ఆదేశాల మేరకు చర్యలు

కడప అర్బన్ : రైల్వే కొండాపురం గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఫిర్యాదు వచ్చిన వెంటనే ప్రిన్సిపల్ వారిని తొలగించారని డిసిఒ సుకన్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపల్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి రిపోర్టు ఉన్నతాధికారులకు పంపించామని తెలిపారు. అధికారుల ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జిల్లా సాహితీ వైభవాన్ని చాటేలా మహాసభలు : విసి

కడప అర్బన్ : జిల్లా భాష సా హిత్య సాంస్కృతిక వైభవాన్ని చాటిచెపుతూ విద్యార్థులను రచయితలు తీర్చిదిద్దేలా మహాసభలు ముందుకు సాగాలని యోగివేమన విశ్వవి ద్యాలయం విసి ఆచార్య చింతా సుధాకర్ ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న వైవీయూ విసి చింతా సుధాకర్

వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల మహాసభలు కడప నగరంలోని జిల్లా పరిషత్తు సభాభవనంలో శనివారం మొదలయ్యాయి. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విసి మాట్లాడుతూ రచయిత కలం నుంచి జాలువారిన అక్షరాలు మనసుకు తాకి మనిషిని చైతన్య వంతుల్ని చేస్తాయన్నారు. రచయితల సంఘం ఏర్పాటు చేయడం ఆయా జిల్లాల అస్తిత్వ సాహితీ ఉద్యమాలకు నాందివంటిదన్నారు. ఇలాంటి వేదికల ద్వారా రచయితల రచనలు, కవి సమ్మేళనాలు బాహ్య ప్రపంచంలోకి వెళుతాయన్నారు. సభాధ్యక్షులు, వైఎస్ ఆర్ జిల్లా రచయి తల సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుసేన్ సత్యాగ్ని మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల కిందట కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ, ఆరుద్ర వంటి మహామహులను కడప గడపలో అడుగిడేలా చేశాయని ఆ వైభవాన్ని తిరిగి నేటి యువతకు అందించేందుకే ఈ ప్రయత్నమన్నారు. గౌరవ సలహాదారు డాక్టర్. నర్రాల రామారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యం మొదలుకొని అభ్యుదయ సాహిత్యం దాక జిల్లా కవులు రచయితలు వైభవాన్ని చాటుతూ అనేక రచనలు చేశారన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి కీలకోపన్యాసం చేస్తూ తొలి తెలుగు శాసనం పుట్టిన నేల అని, అన్నమయ్య, వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి సంఘ సంస్కర్తలు చీకటిలో నిద్రపోతున్న సమాజాన్ని మేల్కొలిపి చైతన్యపరిచారన్నారు. రారా, గజ్జెల మల్లారెడ్డి, వైసీ వీరెడ్డి, కేతువిశ్వ నాథరెడ్డి, సొదుం జయరాం వంటి రచయితులు తమ రచరనల ద్వారా అభ్యుదయ సాహిత్యానికి నిర్వచనం ఇచ్చారన్నారు. ఆత్మీయ అతిథి డాక్టర్ ఎన్. తులసిరెడ్డి మాట్లాడుతూ భాష సాంస్కృతిక రంగాల్లో కడప జిల్లా అరుదైన ముద్రను కలిగి ఉంద న్నారు. రాజ ఆస్థానాలు అంతరించవచ్చేమో కానీ కవులు రాసిన కావ్యాలు సజీవలని చెప్పారు. వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు మాట్లాడుతూ తాళ్లపాక తిమ్మక్క, కవయిత్రి మొల్ల, గంటి కృష్ణవేణమ్మ, పుట్టపర్తి కనకమ్మ, పి.సంజీవమ్మ వంటి రచు త్రులెందరో కడప గడ్డపై పుట్టి సాహితీ పరిమళాలను వెదజల్లారన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యులు తవ్వావెంకటయ్య, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, పలువురు ప్రముఖులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

పోరుమామిళ్ల : బ్యాంక్ అందిస్తున్న సేవలను రైతులు, మహిళ సంఘాల సభ్యులు, కస్టమర్లు వినియోగించుకోవాలని స్టేట్ బ్యాంకు రీజినల్ కార్యాలయ చీఫ్ మేనేజర్ గట్టే శ్రీనివాస రావు పేర్కొన్నారు. పట్టణంలోని రంగసముద్రం బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండలంలోని కొర్రవాటిపల్లె, ముసలరెడ్డిపల్లె, దుగ్గాయపల్లె, సిద్ధనకిచ్చాయిపల్లె గ్రామాల రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కొర్రపాటిపల్లి సచివాలయ రైతుభరోసా కేంద్రంలో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో విరివిగా రుణాలు, ఇతర సేవలు అందిస్తున్నామన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రంగసముద్రం బ్యాంక్ మేనేజర్ యన్, నరేంద్ర రైతులను ద్దేశించి మాట్లా డుతూ ఈ సమాజంలో రైతుల పాముఖ్యతను, వారి సేవలను కొనియడారు.

నిరసనల వేడి

ప్రజా'దృష్టి'

జిల్లాలో అంగన్వాడీ, ఆశా, సమగ్రశిక్ష అభియాన్, జిల్లా రైతు సంఘాల నాయకుల నిరసనల పరంపర కొనసాగుతోంది. ప్రభుత్వం సత్వరమే స్పందించి ఆయా సంఘాల న్యాయబద్దమైన డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. 2017 నవంబర్‌లో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడం న్యాయ సమ్మతం. అదీగాక నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం ప్రాథమిక కర్తవ్య మనే సంగతిని గుర్తించాలి. రాష్ట్రంలో ఎవరు పాలకులుగా ఉన్నప్పటికీ అట్టడుగు స్థాయి ఉద్యోగులు మొదలుకుని పేదలకు సాధ్యమైన మేరకు న్యాయం చేయడం తప్పనిసరి. అటువంటి కిందిస్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవడం విడ్డూరమనే చెప్పాలి. అంగన్వాడీలు, ఆశాలకుతోడు సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసనల బాట పట్టడంలోని న్యాయమైన ఆకాంక్షలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలి. ఐదేళ్ల కిందట అధికారంలోకి వచ్చిన వైసిపి సర్కారుకు రెండేళ్ల కరోనా నేపథ్యంలో డిమాండ్లను నెరవేర్చాలని రోడ్డెక్క లేదు. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిటనైనా తమ న్యాయ బద్ధమైన డిమాండ్లను పరిశీలించాలని అంగన్వాడీలు, ఆశాలు భిక్షాటన ద్వారా నిరసన తెలపడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇంతటి స్థాయిలో తీవ్ర నిరసన తెలుపుతున్న సంఘాలతో సంప్రదింపులు చేసి వారి న్యాయబద్ధమైన ఆకాంక్షలు నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గత టిడిపి ప్రభుత్వం నాలుగవ తరగతి ఉద్యోగులను విస్మరించిన ఫలితమే అధికార భోగమనే సంగతిని గుర్తెరిగి నడుచుకోవాలి. లేనిపక్షంలో సార్వత్రిక ఎన్నికల ముగింట తెంపరితనానికి తగిన ఎదు రుదెబ్బ తగిలే అవకాశం ఉందని గమనించాలి. కరువు మండలాలను ప్రకటించాలని కోరుతూ రైతు సంఘాల నాయకులు రోడ్డుపైకి రావడం గమనార్హం. ఒకరికి ఒకరు తోడుగా ప్రజా సంఘాలన్నీ రోడ్డుబాట పడుతున్న నేపథ్యంలో ప్రాప్తకాలజ్ఞతను ప్రద ర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలే ఇందుకు రుజువుగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన ప్రజామద్దతు కారణంగానే అధికారం చేతులు మారిన వైనాన్ని విస్మరించరాదు. రాష్ట్రంలోనూ ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు చిటపటల నేపథ్యంలోనూ ఇటువంటి తరహా వాతావరణమే కనిపిస్తోంది. గ్రామీణ ప్రజానీకానికి సంక్షేమ ఫలాలను అందించే సంక్షేమ కార్యకర్తలను విస్మరిస్తే ఎటువంటి ఫలితం లభించనుందో మేల్కోవాల్సిన అవసరం ఉంది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

పివి చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి, నాయకులు

ఆర్థిక మాంత్రికుడు పివి నరసింహారావు

ప్రజాశక్తి - వేంపల్లె

భారత స్వతంత్ర సమరయోధుడు, ఆర్థిక మాంత్రికుడు పివి నరసింహారావు అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లెలో పివి నరసింహారావు వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పివి బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషాకోవిదుడని, పరిపాలనాదక్షుడని కొనియాడారు. కాంగ్రెసు పార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఆరేళ్లు పార్టీ అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, నరసింహరెడ్డి, ఉత్తన్న, అమర్నాథ్‌రెడ్డి, బాలం సుబ్బరాయుడు, మహబూబ్ బాషా (మాస్), బద్రి, రాఘవయ్య పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రామచంద్రారెడ్డి

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రామచంద్రారెడ్డి అభినందించారు. సబ్ జూనియర్స్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు చెప్పారు. ఆదిశేషారెడ్డి, వెంకటశ్రీరామ్, విష్ణువర్ధన్, పునేష్ కుమార్, నాగేష్, సాయి అనే విద్యార్థులు ఈనెల 24,25 తేదీల్లో గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటున్నట్లు పిడి రాజశేఖర్ చెప్పారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఫిజికల్ డైరెక్టర్లు జయప్రద, ఫ్రాన్సిస్, రవికుమార్ ఉన్నారు.

పౌష్టికాహారం కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో చిన్నారులకు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం ఇబ్రహీం, సూపర్‌వైజర్ ఉమారాణి, మహిళా పోలీసు ఆకాంక్ష పాల్గొన్నారు.

పనులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తాం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలం పరిధిలోని ముత్తులూరుపాడు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నాడు-నేడు పనుల నాణ్యతపై విజిలెన్స్ ఉన్నతాధికారులు శనివారం తనిఖీ చేశారు. ఇటీవల పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, గ్రామానికి చెందిన పెద్దలు, టిడిపి నాయకులు నాడు-నేడు పనుల్లో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు జిల్లా అధికారులు పనులను పరిశీలన చేశారు. పనులు నాణ్యతగా లేవని గ్రామస్తులు ఫిర్యాదు మేరకు.. విజలెన్స్ అధికారుల సిఫార్సుకు చర్యలు చేపడతామని తనిఖీ సమయంలో హామీ ఇచ్చారు. పనుల నాణ్యతను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. విజిలెన్స్ అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని, ఎటువంటి చర్యలు తీసుకోకపోతే కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎంఇఒ నాగస్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నానో యూరియా బాటిళ్లు పంపిణీ

ముద్దనూరు : మండలంలోని ఉప్పలూరు రైతు భరోసా కేంద్రంలో శనివారం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి రైతులకు నానో యూరియా రసాయన బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రతా పథకం కింద నానో యూరియా బాటిళ్లు రైతులకు అందజేసినట్లు చెప్పారు. వీటిని చల్లటి లేదా పొడి ప్రదేశంలో భద్రపర చుకోవాలన్నారు. నానో యూరియాను పంటకు అవసరమైనప్పుడు పంట సామర్థ్యం ఎదుగుదలను చూసి ఒక లీటరు నీటిలో 3,4 ఎమ్‌ఎల్ ద్రావణాన్ని కలిపి పిచికారీ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి నూతన సాంకేతిక పద్ధతులను అవలంభించి తక్కువ ఖర్చుతో అధిక దిగు బడులను సాధించాలని రైతులను కోరారు. కార్యక్రమములో రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు : ఎంఇఒ

ప్రజాశక్తి - చక్రాయపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాడు-నేడు పథకాలతోపాటు పాలకుల సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలతో ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్నాయని విద్యాశాఖ అధికారి-2 రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగలగట్టుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సొంత నిధులతో ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 350 మందికి నీరు తాగడానికి స్టీల్ వాటర్ బాటిళ్లను మండల సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌కుమార్ స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ రామచంద్రారెడ్డి

చీనీ రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

నేడు సిఎంకు మొరపెట్టుకోనున్న చీనీ రైతులు - టన్నుకు రూ.50 వేలు ఇవ్వాలని వేడుకోలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

రాష్ట్ర ప్రభుత్వం చీనీ రైతుల కోసం పులివెందులలో మార్కెట్ యార్డ్‌ను ప్రారంభించినప్పటికీ ప్రయోజనం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని ఆ రైతులు వాపోతున్నారు. గడిచిన కొన్ని నెలలుగా చీనీకాయ కొనుగోలులో సూట్ పెడుతూ వ్యాపారస్తులు దగా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యానశాఖ, మార్కెటింగ్‌శాఖ సమన్వయంతో పులివెందులలో సూట్ లేకుండా చీనీ కాయలు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ కొనుగోలు కేంద్రంలో వ్యాపారస్తులు మాత్రం స్థానికులు(లోకల్) వ్యాపారస్తులు మండీలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నారు. దీంతో తోటల వద్ద చీనీ కాయలు కొనుగోలుకు, మార్కెట్ యార్డులో జరుగుతున్న వేలంపాటకు చాలా వ్యత్యాసం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం, పులివెందుల, లింగాల, తొండూరు మండలాల్లో దాదాపు 24 వేల హెక్టార్లలో చీనీ సాగులో ఉంది. ప్రతి ఏడాది వేల టన్నుల చీనీ కాయలను పండిస్తున్నారు. పులివెందుల ప్రాంతంలో పండే చీనీ కాయలు మంచి నాణ్యతతో పాటు పరిమాణం కూడా బాగా ఉంటాయి. దీంతో రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో సైతం మంచి డిమాండ్ ఉంది. అయితే రైతులు నేరుగా ఇతర రాష్ట్రాల్లోని మండీలకు తీసుకొని వెళ్లలేక స్థానిక వ్యాపారస్తులకు విక్రయించుకుంటున్నారు.

ప్రముఖ కంపెనీలను ఆహ్వానించడంలో ప్రభుత్వం విఫలం

చీనీ రైతుల అభ్యున్నతి కోసం పులివెందుల మార్కెట్ యార్డ్‌లో చీనీ కాయల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటికీ అక్కడ ప్రముఖ కంపెనీలు రాకపోవడం పట్ల రైతులు సరైన గిట్టుబాటు ధరలు రావడంలేదని వాపోతున్నారు. ముఖ్యంగా రిలయన్స్‌తోపాటు ఇతర కంపెనీల మండీలు ఏర్పాటు చేస్తే సూటు, కమీషన్ లేకుండా ఉండడంతో మంచి ధరల వస్తాయని రైతులు చెబుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం, పాలకులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం చీనీ తోటలకు

గురిజాలలో సాగులో ఉన్న చీనీ తోట

తెగులు సైతం అధికం కావడం, కూలి పెరగడం, పురుగు మందులు, రసాయనిక ఎరువులు ధరలు పెరగడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో చీనీ కాయల దిగుబడి తగ్గి, ఖర్చు పెరిగి పోవడంతో తోటల సాగుకు భారమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చీనీ రైతులను ఆదుకోవాలని సిఎంకు వినతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజవర్గమైన పులివెందులలో చీనీ రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఆరుగాలం శ్రమించి పంట పండించిన తర్వాత సరైన ధరలు లేకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం సైతం చర్యలు తీసుకుని రైతులకు గిట్టుబాటు కావాలంటే కనీసం టన్నుకు రూ.50 వేలు ఉండాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. దీనిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సింహాద్రిపురం మండల పర్యటన నేపథ్యంలో చీనీ రైతులు తమ ఆవేదనను ఆయన దృష్టికి తీసుకెళ్లనున్నారు.

'బీరం' పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న పాఠశాల యాజమాన్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించి, తన జీవితమే ఒక సందేశంగా జీవించిన కరుణామయుడు యేసు క్రీస్తు అని బీరం శ్రీధర్‌రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి అన్నారు. కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో శనివారం క్రిస్మస్ ముందస్తు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ యేసు క్రీస్తు శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటిన వ్యక్తి అని, ఆయన బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేస్తాయని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడారు. విద్యార్థులు శాంతా క్లాస్ ఏంజెల్ వేషధారణలతో క్రిస్మస్ పాటలు పాడుతూ డాన్సులు చేశారు. పాఠ శాల ప్రిన్సిపల్ శ్వేతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాపాడు : స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు శాంతా క్లాజ్ వేషంలో తమ తోటి విద్యార్థులకు కానుకలు పంచారు.క్రీస్తు జన్మ విశిష్టతను తెలిపేలా విద్యార్థులు ప్రదర్శించిన నాటిక చూపరులను ఆకట్టుకుంటుంది. చర్చి ఫాస్టర్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఏసుక్రీస్తు తెలిపిన సర్వమానవ సోదర భావాన్ని విద్యార్థులకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ మన ఐడిపియస్‌లో అన్ని పండుగలను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయ బృందం ముందుంటుందని చెబుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైదుకూరు : పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఫాదర్ రేవ్. దేవదాస్ కార్యక్రమాన్ని ఉపన్యాసంతో ప్రారంభించారు. విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ప్యారిస్‌క్రిస్ట్‌చర్చ్ ఫాదర్ రేవ్. ఆశీర్వాదం, ప్రధానోపాధ్యాయులు మేరీ బెర్త, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సంబరాల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు

విద్యార్థుల శ్రేయస్సుపై ప్రత్యేక దృష్టి : యుటిఎఫ్

మోడల్ పేపర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) విద్యా రంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం వైపే కాకుండా విద్యార్థుల శ్రేయస్సుపై కూడా ప్రత్యేకదృష్టి సారిస్తుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, మహేష్‌బాబు తెలిపారు. స్థానిక నడింపల్లి ఉర్దూ పాఠశాలలో శనివారం పదవ తరగతి మోడల్ పేపర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా ఈ మోడల్ పేపర్‌ను యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచురించినట్లు తెలిపారు. ఆంగ్ల, తెలుగు మాధ్యమ విద్యార్థులకు కేవలం రూ. 75కే అన్ని సబ్జెక్టులు ఉండేలా తయారు చేశామన్నారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ మోడల్ పేపర్లను ప్రశంసించారని తెలిపారు. యుటిఎఫ్ తయారు చేసిన గత సంవత్సర మోడల్ పేపర్లో 80 శాతం ప్రశ్నలు వచ్చి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఈ ఏడాది కూడా మంచి ఫలితాలు సాధించేలా మోడల్ పేపర్ తయారు చేశామన్నారు. ఈ మోడల్ పేపర్ కావలసినవారు రవీంద్రుడు 91601 14313నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాధర్, గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జగన్ పాలన అంతం కాబోతోంది'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

2024 ఎన్నికల త్వరత రాష్ట్రంలో జగన్ పాలన అంతం కాబోతోందని టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు జగన్ పాలనపై విసుగుతో ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైసిపికి ఓటమి తప్పదన్నారు. ప్రొద్దుటూరులో గెలుపు గుర్రం ఎవరో టిడిపి అధినేత చంద్రబాబుకు తెలుసని, వారికే బాబు టికెట్ ఇస్తారని అన్నారు. ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు. స్థానికంగా కొందరు తప్పుడు మార్గంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కు చెందిన వాట్సాప్ గ్రూపుల్లో తమపై తప్పుడు వార్తలు వైరల్ అవుతున్నాయని తెలిపారు. ప్రొద్దుటూరు టిడిపి టికెట్ గురించి ఎమ్మెల్యే రాచమల్లు ఎందుకు ప్రకటనలు చేస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. రాబోయే ఎన్నికల్లో 150 సీట్ల కంటే ఎక్కువగా టిడిపి గెలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వద్ది బాలుడు, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి

రైతులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - దువ్వూరు

ఆరుగాలం కష్టపడి పంటలు పండించి ప్రపంచ జీవకోటికి ఆహారం అందించే రైతు కష్టాన్ని గుర్తించి డిసెంబర్ 23ను అంతర్జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ రైతన్న కష్టాన్ని ఏనాడో గుర్తించిన మన మహానేత డాక్టర్ వైయస్ఆర్ జయంతిని మన రాష్ట్ర రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా, రైతు ఆసరా కింద వెనువెంటనే ఇన్పుట్ సబ్సిడీ, ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న ధాన్యాన్ని ప్రభుత్వమే సేకరిస్తూ.. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఆదుకుంటోందన్నారు. రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరం

ఖాజీపేట : స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కడపకు చెందిన నవీన్ న్యూరో కేర్ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఉచితంగా షుగర్ పరీక్షలు, మందులను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. తలనొప్పి, మెడ నొప్పి, నడుము నొప్పి, తల తిరగడం, మైగ్రేన్ వంటి అనేక సమస్యలకు ఉచితంగా వైద్యం అందించనున్నట్లు పేర్కొంది.

ఆర్‌సిడిఎస్ రాయలసీమ జోన్ యూత్ కన్వీనర్‌గా 'చప్పిడి'

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రెడ్డి కమిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాయలసీమ జోన్ యూత్ కన్వీనర్‌గా పులివెందులకు చెందిన చప్పిడి జగదీశ్వర్‌రెడ్డి నియమి తులయ్యారు. ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి ఆలోచనలో భాగంగా రెడ్డి యువత అభ్యున్నతికి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే చర్యలో భాగంగా జగదీశ్వర్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కన్వీనర్ బాధ్యతలను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి బంధు మిత్రులను కలుపుకొని ప్రతి ఒక్క యువత కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య ఉన్నా పరిష్కారం కోసం ఉంటానని, 88867 74770కు ఫోన్‌ను సంప్రదించాలని జగదీశ్వర్‌రెడ్డి కోరారు.

జగదీశ్వర్‌రెడ్డి

నేడు హనుమద్ వ్రతం

చక్రాయపేట : జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం హనుమద్ వ్రతం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ : పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆది, సోమవారాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం శ్రీ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారి శిష్య బృందంచే జానపద, వెస్ట్రన్ నృత్య ప్రదర్శన. సోమవారం సాయంత్రం విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ నాగార్జున ఇంగ్లిష్ మీడియం పాఠశాల వారి చిన్నరులచే శ్రీ చిట్టి డ్యాన్స్ మాస్టర్ అధ్వర్యంలో శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆయా కార్యక్రమాలను స్థానికులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

3కే రన్ మారథాన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్

ఆకట్టుకున్న ఆడుదాం ఆంధ్ర 3కె మారథాన్

ప్రజాశక్తి - మైదుకూరు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల అవగాహనలో భాగంగా శనివారం మైదుకూరులో ఆడుదాం ఆంధ్ర 3కె రన్ మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. మైదుకూరులోని నాలుగు రోడ్ల కూడలిలో ఉదయం 3కె రన్ మారథాన్‌ను మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, కమిషనర్ రంగస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రంలో ఎంపిపి వీరనారాయణరెడ్డి శనివారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 3కే రన్నింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన ఆడదాం ఆంధ్ర అనే కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు. గ్రామస్థాయిలో క్రీడాకారులను గుర్తించడమే కాకుండా ఆరోగ్య వ్యాయామంలా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంఇఒలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

అమృత్‌నగర్ క్రాస్ రోడ్డులో నూతన మసీదు నిర్మాణానికి శనివారం భూమిపూజ చేసి దువా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తబ్లిక్ జమాత్ అమీర్ ముఫ్తి అబ్దుల్ వహాబ్ మాట్లాడారు. ప్రతి మనిషికి ప్రార్థన అత్యంత ముఖ్యమైన అంశమన్నారు. మసీదు స్థలదాత షేక్ అమీర్‌బాషా కుటుంబ సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో అన్వర్ బాషా, ఉర్దూ పండితులు గౌస్‌లాజం, ఐరన్ మౌలానా, తౌహీద్, హఫీజ్, అమీర్‌బాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దువా చేస్తున్న ముస్లిములు

రేపటి నుంచి కాశినాయన ఆరాధన

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని పత్తూరు గ్రామం వద్ద కాశినాయన 27వ ఆరాధన ఉత్సవాలు సోమవారం నుంచి రెండు రోజులు పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, కాశిరెడ్డి నాయన సేవా కమిటీ, భక్త బృందం శనివారం పేర్కొంది. ఈ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాటం, రాత్రి పది గంటలకు ఒంగోలు గ్రూపు వారిచే చెంచులక్ష్మి నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. మంగళవారం ఉదయం హరినామ సంకీర్తన, తాళ భజనలు ఉంటాయని, సోమవారం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి

ప్రజాశక్తి - వేంపల్లె

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం మహిళలతో ఆలయాలు కిటకిటలాడినాయి. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానాకి చెందిన జడ్పీ పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మెయిన్ బజార్‌లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కుర్రాకుల వెంకటేష్ ఏర్పాట్లు చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీవీరాంజనేయస్వామి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు.

చక్రాయపేట : మండల కేంద్రంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర, వీరభద్ర స్వామి దేవాలయంలో శనివారం చైర్మన్ మోపురి రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మూలవిరాట్లకు పాలు, పెరుగు, నెయ్యి, నాలుగు రకాల పండ్లతో అభిషేకం చేశారు. అనంతరం భక్తులు అలరించే విధంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఓబుల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

దువ్వూరు : ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సుప్రసిద్ధ పాత దువ్వూరు కోదండ రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం వేకువజాము నుండే ప్రారంభమైంది. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు శ్రీధర్ శర్మ, భక్తులు

పులివెందుల రూరల్ : పులివెందుల శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో శనివారం వైకుంఠ ద్వార దర్శనం, స్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

ఆలయం వద్ద చేపట్టిన అన్నదానం

గుప్తా మెడికల్ స్టోర్ దినేష్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణ మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి, పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల జడ్పిటిసి బయపురెడ్డి, పులివెందుల పట్టణ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఈశ్వరిదేవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివకుమార స్వామి, శ్రీ బ్రహ్మ పదం బ్రహ్మంగారి ఉపాసకులు డాక్టర్ కృష్ణమాచారి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు మాధవాచారి, కాబోజీ మల్లికార్జున, నంగి సోమేశ్వరమ్మ, అంగడి విజయలక్ష్మి, ఇఒ రమణ, ఆలయ సిబ్బంది, మెడికల్ స్టోర్ దినేష్, చల్లా వంశీయులు, పులివెందుల డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది : 'చల్లా'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అన్నదానం పుణ్యకార్యమని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ తెలిపారు. శనివారం స్థానిక పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ ప్రతి శనివారం, ప్రతి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సీతంపల్లి రమణ, నల్లం రవిశంకర్, బోడె ప్రసాద్, శివ, ఏసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈఓపీఆర్డి రాధాకృష్ణవేణి సూచించారు. శనివారం మండలం కేంద్రమైన చాపాడు, సీతారామపురం గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తుందన్నారు. వ్యవసాయానికి డ్రోన్‌లు, ఇళ్లకు గ్యాస్ సబ్సిడీ వంటి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రామ సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.